## గణేష్ నిమజ్జన కార్యక్రమంలో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



దుండిగల్ సెప్టెంబర్ 5, (వార్తాప్రభ) : దుండిగల్ గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో దురదృష్టవశాత్తు తండ్రి–కొడుకులు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే దుండిగల్ గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసాను ఇచ్చి యాభైవేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “గణేష్ నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఇలా తండ్రి–కొడుకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను” అన్నారు. గత ఆదివారం రాత్రి జరిగిన ఈ దుర్ఘటనలో దుండిగల్ గ్రామం, శ్రీనివాస కాలనీకి చెందిన డొక్కా శ్రీనివాస్, ఆయన కుమారుడు డొక్కా జాన్ వెస్లీ ఆటోతో చెరువులో పడిపోయి మృతిచెందారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ కౌన్సిల్లోర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, పాక్స్ వైస్ చైర్మన్ నలుతురి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జగన్ నాయక్, వీరాస్వామి, నర్సింగ్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మెన్ మన్నే రాజు, శ్రీకాంత్, విష్ణు యాదవ్ కుటుంబ సభ్యులు వున్నారు.

## గణనాధుని సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొర్రూరు సెప్టెంబర్ 4(వార్తా ప్రభ)**తొర్రూరు మండలం వెలికట్టే గ్రామంలో గణనాధుని అన్నదాన కార్యక్రమం లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గణనాదుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తరువాత భోజ్య తండా గ్రామానికి వెళ్లిన ఆమె, అక్కడి గ్రామస్థుల ఆహ్వానం మేరకు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గురువారంఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ మన హిందూ సాంకృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఇలాంటి పండుగలు సామాజిక సేవకు నాంది కావాలన్నారు. పూర్వీకులు చెప్పినట్టు మానవసేవే మాధవసేవ అని గుర్తు అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటు, వారి అండగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అనునిత్యం అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం...




**కూకట్ పల్లి,సెప్టెంబరు 4(వార్తప్రభ):** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆర్‌పి కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువారం ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరతో కలసి కూకట్పల్లిలో నీ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సహా విద్యార్థులతో కలసి ఆర్ పి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా ఉన్న ఇందిరని, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సన్మానం చేశారు. కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్రను స్మరించుకుంటూ, సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మరొక్కసారి ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేశారు.

## పంచాయతీలు, మద్యం సేవించడానికి అడ్డాగా స్టేడియం!!

● ఇబ్బందులకు గురి అవుతున్న మహిళలు, చిన్నపిల్లలు ● సింగరేణి సంస్థలో సెక్యూరిటీ ఉన్నట్టా? లేనట్టా? ● “గ్రౌండ్”కి ఎలా పోయేది... వాకింగ్ ఎట్లా చేసేది? ● తీవ్ర అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్న వాకర్స్





పెద్దపల్లి/ గోదావరిఖని సెప్టెంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)పంచాయతీలు, మద్యం సేవించడానికి గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం అడ్డాగా మారినది. ప్రతిరోజు ఉదయం కాగానే గ్రౌండ్ నలుమూలల ఖాళీ మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. భార్యాభర్తల, అన్నదమ్ముల, తల్లి కొడుకుల, ఇరుగుపొరుగు, భూమి పంపకాలు, ఆస్తుల పంపకాలు ఇలా ఒక్కటేమిటి ఏ రకమైన పంచాయతీలైనా యదేచ్ఛగా స్టేడియంలో నిర్వహించుకుంటున్నారు. పంచాయతీ సమయంలో ఏమి జరుగుతుందో అందరికీ తెలిసిన విషయమే. ఇరు వర్గాల వారు నానా బూతులు తిట్టుకోవడం హంగామా చేయడం సర్వసాధారణం. ఆ సమయంలో స్టేడియంలో ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి వచ్చే మహిళలు, చిన్నారులు, వాకర్లకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక మానసిక ప్రశాంతత కోసం ఆహ్లాదకరమైన గాలిని పీల్చుకోవడానికి వచ్చే వారికి ఇలాంటి సంఘటనలు రోజు పునరావృతం కావడం వలన మరింత తలనొప్పిగా మారుతున్నది. సింగరేణి సంస్థలో సెక్యూరిటీ ఉన్నట్టా? లేనట్టా? అని బాధితులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. “గ్రౌండ్”కి ఎలా పోయేది... వాకింగ్ ఎట్లా చేసేది? అని తీవ్ర అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వాకర్స్. ఇప్పటికైనా సింగరేణి సంస్థ అధికారులు సెక్యూరిటీని ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా వాకర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పోలీసులు పెట్రోలింగ్ చేసి మద్యం బాబులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాకర్లు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలకు ఆరోగ్యం, ఆనందం,శాంతి, శ్రేయస్సు కలగాలి

**గణనాధుని కోరుకున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నిర్వహించారు .అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం,ఆనందం,శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీకగా,సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు. గణేశ నవరాత్రి వేడుకలు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఒక చోట చేర్చే సాంప్రదాయ పర్వదినాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గణేశ ఉత్సవాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు,సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలని గంగాధర్ రెడ్డి అన్నారు. యువత గణేశ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి,శ్రేయస్సు సాధించాలని కోరుకున్నారు. ఈ స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,గణేష్ మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను చేకూర్చేది గణనాథుడు.

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని,అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని,ప్రతి ఒక్కరికి అవగాహన కలిపించాలని,మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకును సాధించాలి : కే.యం. ప్రతాప్




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి,కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఎస్ కావ్య కు 10,000 (572/600) మరియు రెండవ ర్యాంకు సాధించిన పి హరిచరణ్ కు 10,000 ల (560/600) నగదు పురస్కారాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఉపాధ్యాయులకు బహుమతులను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలన్నారు, మంచిర్యాంకులను సాధించిన వారికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అందరూ బి.ఎడ్., ఎంబీఏ, పిజి చదివిన ఉపాధ్యాయులు ఉన్నారు కాబట్టి, ఈసారి కూడా పోయినసారిలా పదవ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత వస్తుందని ఆశిస్తున్నానన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి,ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ వారు తదితరులు పాల్గొన్నారు.




వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఫలించిన ఎంపీ వంశీకృష్ణ కృషి!!

● రామగుండం, మంచిర్యాలలో ఆగనున్న సూపర్ ఫాస్ట్ రైళ్లు ● సౌకర్యవంతమైన ప్రయాణం, సులభమైన రవాణా సౌకర్యం అందించడమే లక్ష్యం ● పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఫలితం ఫలించింది. పార్లమెంటు సాక్షిగా రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లలో సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ళు నిలవాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో వివిధ రైళ్ల నిలుపుదల చేస్తూ రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసినది. ఈ సందర్భంగా ఎంపీ కార్యాలయం నుంచి ప్రకటనలో వివరాలను తెలిపారు. సౌకర్యవంతమైన ప్రయాణం, సులభమైన రవాణా సౌకర్యం అందించడమే లక్ష్యం అని ఎంపీ పేర్కొన్నారు. సంఘమిత్ర సూపర్ ఫాస్ట్, భాగ్మతి సూపర్ ఫాస్ట్, దక్షిణ సూపర్ ఫాస్ట్, సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్, ఎర్నాకులం పాట్నా సూపర్ ఫాస్ట్ రామగుండంలో హాల్టింగ్ అవకాశం లభించినట్లు తెలిపారు.

## హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ రద్దు...ప్రజలకు భారీ లాభం!

**ఫెడరేషన్ అధ్యక్షుడు రాపోలు సుధాకర్.**



ఎల్బీనగర్ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు కావడం వల్ల లక్షలాది మంది లబ్ధి పొందుతారని జనరల్ ఇన్సూరెన్సు ఏజెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాపోలు సుధాకర్ తెలిపారు. 2017 నుండి ఈ డిమాండ్‌పై కృషి చేస్తూ,2024లో కేంద్ర మంత్రి నిర్మల సీతారాంకి వినతి పత్రం ఇచ్చామని చెప్పారు. ఈ నిర్ణయం వల్ల సామాన్య ప్రజలు ఎక్కువగా పాలసీలు తీసుకునే అవకాశం పెరుగుతుందని పేర్కొంటూ,ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

## రూ. 1,90,000 లకు గణనాధుని లడ్డును కైవసం చేసుకున్న మిరియాల నిహిరా



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్‌లోని రాజీవ్ నగర్ కాలనీ శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద లడ్డు వేలం పాట ఘనంగా జరిగింది. శ్రీ గంగమ్మ తల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించగా,వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేలంలో మిరియాల ప్రీతం తన కుమార్తె మిరియాల నిహీరా పేరుమీద రూ. 1,90,000 కు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సెంట్రింగ్ యూనియన్ నాయకులు

**కూకట్ పల్లి, సెప్టెంబర్4(వార్తాప్రభ)** కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 13 లో అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన సెంట్రింగ్ యూనియన్ నాయకులు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో భక్తిశ్రద్ధలతో విద్యాబుద్ధులతో ప్రతి ఒక్కరు పండగ వాతావరణం నిమజ్జన వేడుకలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్,రాము,రాజు, ప్రవీణ్,యాదగిరి,నాని,రాము, భక్తులు,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## పార్టీలను మింగేస్తున్న కుటుంబాలు

బీజేపీ ఎపుడూ ప్రాంతీయ పార్టీలను కుటుంబ పార్టీలు అంటుంది. అదే నిజం కూడా. ఏక వ్యక్తి పార్టీలుగా ఇవి ఉంటాయని విమర్శలు ఉన్నాయి. అంతే కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా వ్యవహరిస్తున్నాయని అంతా అంటూంటారు. అక్కడ పెత్తనం అంతా కుటుంబ సభ్యులదే ఉంటుంది. తండ్రి తరువాత కుమారుడు కుమార్తె వారసత్వం కోసం వస్తారు. ఒకరి తర్వాత ఎక్కువ మంది ఉంటే ఇక తంటాలే. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన నాయకులు కానీ అధినేతను నమ్ముకుని రాజకీయం చేసే కార్యకర్తలకు కానీ పెద్దగా ప్రాధాన్యత ఉండదు. పార్టీ కోసం వారు ప్రాణం పెడుతున్నా కూడా ఈ కుమ్ములాటల వల్ల వారే పూర్తిగా నలిగిపోతుంటారు. ఇక ప్రాంతీయ పార్టీలలో సంక్షోభాలు అన్నీ కుటుంబాల నుంచే వస్తాయని చెబుతారు. తెలుగునాట చూస్తే మూడు దశాబ్దాల క్రితం తెలుగుదేశం పార్టీలో అతి పెద్ద సంక్షోభం వచ్చింది. ఎన్టీఆర్ కుటుంబంలో వారే తిరుగుబాటు చేశారు. ఇందులో బయట వ్యక్తులకు కానీ పార్టీలో ఏళ్ళ కొలది పనిచేసిన నాయకులకు కానీ పెద్దగా సంబంధం లేదు. అయితే అధికార మార్పిడి సులువుగా జరగకపోయినా చంద్రబాబు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ముప్పయ్యేళ్ళ పాటు సక్సెస్ ఫుల్ గా పార్టీని నడిపించారు. ఆ తరహా ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా ఆయన కట్టుదిట్టమైన చర్యలే తీసుకున్నారు. ఇక చూస్తే మరో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అవి వైసీపీ బీఆర్ఎస్. ఈ రెండు పార్టీలకూ కుటుంబం ఎంతలా పునాదిగా ఉందో అంత లాగానే ఇబ్బందులు కూడా అక్కడ నుంచే వస్తున్నాయన్న విశ్లేషణలు ఉన్నాయి. వైసీపీని పటిష్టం చేయడానికి వైఎస్సార్ కుటుంబం అంతా ఒక్కలా నిలిచి పనిచేసింది. అయితే 2019లో అధికారంలోకి రాగానే వైసీపీలో సంక్షోభం ఏర్పడింది. అయితే అది పార్టీలోనే వచ్చింది. షర్మిల పార్టీ నుంచి వేరు పడి వైఎస్సార్ టీపీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ తరువాత ఆమె దానిని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీకి వచ్చి పీసీసీ చీఫ్ అయ్యారు. జగ ని 2024 ఎన్నికల్లో ఓటమి పాలు చేయడానికి షర్మిల పాత్ర కూడా కీలకంగా మారిందని అందరికీ తెలిసిన సంగతే. కట్ చేస్తే తెలంగాణాలో మరో ప్రాంతీయ పార్టీగా బీఆర్ఎస్ ఉంది. ఆ పార్టీ అధికారంలో పదేళ్ళ పాటు ఉంది. అపుడు ఏవీ పేచీ పూచీలు రాలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నపుడే విభేదాలు వస్తాయి. కాబట్టి అంతా బాగానే ఉంది అనుకున్నారు కానీ ఓటమి తరువాతనే బీఆర్ ఎస్ బీటలు వారుతోంది. ఏకంగా కేసీఆర్ సొంత బిడ్డ కవిత వల్లనే గులాబీ పార్టీకి ఇబ్బందులు వస్తున్నాయి. ఆమె ఎదురు నిలిచి బీఆర్ఎస్ అధినాయకులను నిలదీస్తున్నారు ప్రత్యర్ధులకు అలా ఆయుధాలు అందిస్తున్నారు. దాంతో బీఆర్ఎస్ బిత్తర పోవాల్సి వస్తోంది. ఇక చూస్తే కనుక రేపటి రోజున బయట ప్రత్యర్థులతో కాదు సొంత వారితోనే యుద్ధం చేయాల్సి రావడం బీఆర్ఎస్ కి అయినా వైసీపీకి అయినా పెను సవాల్ అని అంటున్నారు. ఇక్కడ సెంటిమెంట్ కూడా ముడి పడి ఉంటుంది. జగన్ విషయమే తీసుకుంటే తల్లికి చెల్లికి అన్యాయం చేశారు అని ప్రత్యర్థులు ఈ రోజుకీ విమర్శిస్తున్నారు. రేపటి రోజున బీఆర్ఎస్ కూడా ఇలాంటి విమర్శలు ఎదుర్కోవచ్చు. దాని వల్ల పార్టీకి కొత్త ఇబ్బందులు నష్టాలు మరింతగా పెరుగుతాయని అంటున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవమని ఒక సామెత ఉంది. కానీ ఇంట్లోనే రచ్చ చేసుకుంటే ఎలా అన్నది కుటుంబాల ఆధీనంలో ఉన్న పార్టీలకే తెలియాలని అంటున్నారు. ఇక పొరుగున ఉన్న తమిళనాడులో చూస్తే కనుక డీఎంకేలోనూ వారసత్వ పోరు కుటుంబ కలహాలు ఒక దశలో ఎక్కువగానే పెచ్చరిల్లాయి. కరుణానిధి పెద్ద కుమారుడు అళగిరికి స్టాలిన్ కి మధ్య పార్టీ ఆధిపత్యం మీద పోరు అయితే ఉండేది. కానీ చివరికి స్టాలిన్ చాకచక్యంగా పార్టీని మొత్తం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అలాగే బీహార్ లో చూస్తే లాలూ ఇద్దరు కుమారులలో చిన్న కుమారుడు తేజస్వి యాదవ్ వారసుడిగా ఎదిగి పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు.

## బాధపడుతున్న బాధితులకు ఎల్.ఓ.సి అందజేత

**ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటిశ్రీధర్ తో కలిసి అందజేసిన కూటమి నేతలు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని43 వ డివిజన్ , ఊర్మిళ నగర్ కు చెందిన మద్దూరి గురవా రెడ్డి కి మంజూరైన రూ 4 లక్షల 69 వేల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను బాధితుడి కుటుంబ సభ్యులకు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఊర్మిళ నగర్ కు చెందిన మద్దూరి గురవ రెడ్డి 40 గుండె పోటు కు గురై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని,శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎల్. ఓ సీ .కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 4 లక్షల 69 వేల ఎల్. ఓ. సీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , 43 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గోళ్ల విశ్వేశ్వరరావు, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు మొరబోయిన రాంబాబు బాధితుడి తనయుడు చెన్నకేశవరెడ్డి కి అందజేశారు. త్వరితగతిన ఎల్ .ఓ. సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## బ్లెడ్ డొనేషన్ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**నారాయణపేట సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారాయణపేట పట్టణం శాతవాహన కాలనీలో గల ఉర్దూ భవన్ లో హయత్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతు హెల్త్ కేర్ స్యాబులు ఇలాంటి ప్రజల కోసం చేసే సేవలు ప్రణపాయం ఉన్న వారికి ఎంతో మంది ఉపయోగం ఉంటుంది అన్నారు

# షా జహూర్ ముసఫిర్ ఖానాను ప్రైవేట్ పరం చేయొద్దు

## వైసీపీ 54వ డివిజన్ నాయకులు బాషి విమర్శతో కూడిన హితవు



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** షాజహూర్ ముసాఫిర్ ఖానా ను లీజు పేరిట ప్రైవేట్ పరం చేయొద్దని వైసిపి 54 డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ హసన్ భాష (బాషి) అన్నారు. గురువారం వించిపేటలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముసాఫిర్ ఖానాను ప్రైవేటుపరం చేసే ఆలోచనను కూటమి ప్రభుత్వం వెంటనే విరమించాలని హితవు పలికారు. గత వందేళ్ళ క్రితం షా జహూర్ కుటుంబం వారు పేద ముస్లిం ప్రజలకు అండదండగా నిలవాలనే ఉద్దేశంతో 1500 గజాల ముసాఫర్ ఖానా స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వక్ఫ్ బోర్డ్ వారు గతంలో పేద ముస్లింల కుటుంబాలు వివాహాలకు తక్కువ రేటుతోనే ముసాఫిర్ ఖానాను ఇచ్చేవారని, రంజాన్ కు పేదలకు జకాత్ ఇచ్చేవారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముసాఫిర్ ఖానా ను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం ద్వారా సామాన్య, పేద ముస్లింలకు ముసాఫిర్ ఖానా అందుబాటులో లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇస్తే పేద ముస్లిం కుటుంబాలు పెళ్లి చేయాలంటే లక్షలాది రూపాయలు ముసాఫిర్ ఖానా అద్దెలకే చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ముస్లిం కుటుంబాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో షా జహూర్ కుటుంబీకులు ఇచ్చిన ఆస్తిని వారి ఆశయాల ప్రకారం పేద ముస్లిం కుటుంబాలకు ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెలంపల్లి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసి కార్పొరేషన్ కు ఇచ్చిన హాల్లో కేవలం 1200 రూపాయలకే పెళ్లిళ్లు నెల మొత్తంగా సందడిగా జరుగుతుంటే, ముసాఫిర్ ఖానాలో అద్దెలు భరించలేక నెలకు ఒక్క పెళ్లి జరగని పరిస్థితి ఉందని చెప్పారు. ముసాఫిర్ ఖానాకు గతంలో వలే కమిటీ వేసి అద్దె ద్వారా వచ్చిన ఆదాయంలో నుంచి రంజాన్ కు పేద ముస్లింలకు జకాత్ ఇచ్చే పద్ధతిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముస్లిం నాయకులు అన్సారి బేగ్, జిలాని షేక్, ఖలీల్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ .ఓ .సీ అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్.ఓ.సి ను గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, 39 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కే శివ శర్మ, 39 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు ఏలూరి సాయి శరత్,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వాణిజ్య విభాగం కన్వీనర్ పచ్చి పులుసు శివప్రసాద్ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి అందజేశారు. 39 వ డివిజన్ ,కామకోటి నగర్ కు చెందిన అక్కపెద్ది రాజ్యలక్ష్మి (64) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆవిడకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీ కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 6 లక్షల 70 వేల ఎల్. ఓ.సీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన ఎల్.ఓ.సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వక్ఫ్ భూములు, షాది ఖానాలు, ముసాఫిర్ ఖానాలు ప్రైవేటు వ్యక్తుల పరం చెయ్యొద్దు

***రాష్ట్ర వాక్ఫ్ బోర్డు సి ఈ ఓ కలిసిన. రాష్ట్ర వైసీపీ మైనారిటీ కార్యదర్శి, బాజీ బాబా బృందం.***



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వక్ఫ్ భూములతోపాటు షాది ఖానాలు ముసాఫిర్ ఖానాలు. బడా బాబుల చేతిలో అప్ప చెబుతున్న తెలుగుదేశం ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు మోసం చేస్తుందని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బాజీ బాబా అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో వేస్ట్ బుకింగ్ రైల్వే స్టేషన్ దగ్గర గల. దశాబ్దాలప్రసిద్ధిగాంచిన. ( షాజహూర్ ముసాఫిర్ ఖానా ) పేద ముస్లిం యాత్రికులకు తక్కువ ఖర్చుతో రూములు పేద ముస్లింలు పెళ్లిళ్లు జరుపుకోవాలని తక్కువ ఖర్చుతో సదుపాయాలు ఏర్పాటు చేసేవారు. విజయవాడలో ఏకైక ముసాఫిర్ ఖానా (షాది ఖానా)రాష్ట్ర వాక్ఫ్ బోర్డు కమిటీ ఆధ్వర్యంలో నడిపేవారు. కానీ ఈరోజు ప్రైవేట్ కరణ చేయటం సరైనది కాదని సి ఈ ఓ కి వివరించారు. ఇలాంటి నిర్ణయాలు మైనారిటీలకు మోసం చేయటమేనని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగాఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు. షేక్ మస్తాన్ ఎన్డీఏ తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీలకు మోసం చేస్తుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు సి ఈ ఓ కలిసి మెమోరాండం ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇర్ఫాన్,రాష్ట్ర మైనారిటీసహాయ కార్యదర్శి షేక్ నజీర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ అతిక్,పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అన్వర్, తూర్పు మైనారిటీ అధ్యక్షుడు షేక్ సుభాని, సీనియర్ నాయకులు హుస్సేన్ షరీఫ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పి ఎస్ ఆర్ సి ఎమ్ ఆర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిపొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్అండ్ టెక్నాలజీ (అటానమస్)లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సభ్యులందరికీఉల్లాసకరమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. బోధన, బోధనేతర సిబ్బందిఇద్దరికీ వివిధ ఆటలు కార్యకలాపాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. మన జీవితంలో తల్లిదండ్రుల తరువాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే. వారు మనకు చదువుతోపాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేదికాదు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుంది. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగాసాగుతుంది. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం. ఈ రోజుమన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజు. ఇది స్నేహ భావాన్ని మరియు వినోదాన్నిపెంపొందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలోచింపజేసే స్కిట్ , వినోదాత్మక స్టాండ్-అప్ కామెడీ విభాగాలతోప్రేక్షకులను ఉత్సాహపరిచారు. విజేతలకు శ్రీమతి చిత్త విజయ శ్రీ , శ్రీమతి కాజా శ్రీదేవి బహుమతులు అందించారు. అన్ని బోధనా అధ్యాపక సభ్యులకు ఉపాధ్యాయ దినోత్సవబహుమతుల పంపిణీతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుకలు కళాశాల తన అంకితభావంతో పనిచేసేఅధ్యాపకులు మరియు సిబ్బందిని అభినందించడానికి మరియు గౌరవించడానికి నిబద్ధతకు నిదర్శనం. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ , ట్రెజరర్ కాజారాఘవయ్య , జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ , శ్రీమతి చిత్త విజయ శ్రీ , శ్రీమతి కాజా శ్రీదేవి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి, ఐక్యూఏసీ ఇన్చార్జ్ డాక్టర్ ఎ. శ్రీనివాసరావు, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులుపాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సరే..... డ్రైవర్ కండక్టర్ వెతలూ పట్టించుకోండి

## ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ శ్రీ కొనకళ్ల నారాయణ కి వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణని వారి క్యాంపు కార్యాలయంలో ఏపీ పి.టి.డి (ఆర్టీసీ) బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వి. శేషగిరిరావు కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తి అమలులో కండక్టర్లు మరియు డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించవలసిందిగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొనకళ్ళ నారాయణ స్పందిస్తూ కండక్టర్, డ్రైవర్ల ఇబ్బందులు తొలగించడానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వి.జానకిరామ్, టీ.మురళి తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు ప్రవాహంలో అడ్డంకులు లేకుండా చర్యలు

***దోమల నిర్మూలనకు బుడమేరు కాలువ గట్ల పైన తైవాన్ స్ప్రే***





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుడమేరు లో నీటి ప్రవాహం అంతరాయం లేకుండా ఉండేందుకు గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం ఆదేశాల మేరకు బుడమేరు కాలువలో అడ్డుగా ఉన్న మొక్కలను మలేరియా సిబ్బంది తొలిగించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు మాట్లాడుతూ, నీరు నిల్వ ఉంటేనే దోమలు వచ్చే అవకాశాలుంటాయి , అందుకోసమే నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు నీటి ప్రవాహం ఉండేటట్టు అడ్డొచ్చిన వ్యర్థాలు, పిచ్చి మొక్కలు , గుర్రపుడెక్కలు తొలగిస్తున్నామని అన్నారు. బుడమేరు కాలువ గట్ల వద్ద అక్కడక్కడ గుంతలలో ఉన్న నీటి నిల్వల్లో దోమలు ఉత్పన్నమయ్యే అవకాశాలు నందున, వాటిని నిర్మూలించేందుకు యాంటీ లార్వా ఆపరేషన్లలో భాగంగా తైవాన్ స్ప్రే చేశామని అన్నారు.

# శ్రీ త్రికోటేశ్వరలో ముందస్తు మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు





**చేజర్ల సెప్టెంబరు 03 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లిలోని శ్రీత్రికోటేశ్వర విద్యాలయంలో ఇస్లాం మత స్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ నరసారెడ్డి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్ర, ఖురాన్ బోధనలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో మతసామరస్యానికి ప్రతీకగా శ్రీ త్రికోటేశ్వర విద్యాలయంలో ప్రతి పండుగను ఘనంగా జరుపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు బాల బాలికలు పాల్గొన్నారు.

# గురువులు సమాజానికి మార్గదర్శకులు

**విజయవాడఎంపీ కేశినేని శివనాథ్**

**సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకం**

**ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు**

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాలలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సమాజ గమనానికి మార్గదర్శకులు..సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించి.. లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహనను కలిగించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ అనే సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువుకు ఉన్న ప్రాధాన్యతను తెలియచేస్తున్నదని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు.. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి, అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో సమూలమైన మార్పులు చేసి సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం వడ్డించడం తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి రూ.15 వేలు జమ చేయడంతో ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో బోధన చేస్తుండడం, ఎన్.సి.సి , క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుండడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్చేందుకు ఆసక్తి కనపర్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలకు నో అడ్మిషన్ బోర్డ్ పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పారదర్శకత, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (%పీ%) మంచి ఫలితాలు అందిస్తుందని, విద్యారంగం ప్రగతి పట్ల ఎన్డీయే కూటమి కి ఉన్న అంకితభావానికి, చిత్తశుద్ధికి ఇది నిదర్శమని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.



# 10వ డివిజన్ కూటమి పార్టీలో విభేదాలు.



మచిలీపట్నం సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) క్షేత్రస్థాయిలో జనసేన ,తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య లోపించిన స్నేహం.ఇటీవల 2024 జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీలు జతకట్టి ఎన్నికలలో విజయం సాధించి కూటమి ప్రభుత్వంను స్థాపించారు. రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వం లో ఉన్న రాజకీయ పార్టీలు కలిసికట్టుగా ఉంటున్నాయి. అయితే క్రింది స్థాయి కూటమి ప్రభుత్వం లో ఉన్న కొంతమంది పార్టీ నాయకుల మధ్య విభేదాలు తలెత్తుతున్నాయి. కలిసికట్టుగా ఉండాల్సిన జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య విభేదాలు బగ్గు మంటున్నాయి.మచిలీపట్నం నగరపాలక సంస్థలో 10వ డివిజన్ కూటమి ప్రభుత్వంలో జతకట్టిన జనసేన, తెలుగుదేశం పార్టీ లో ఉన్న ఇన్చార్జిల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మచిలీపట్నం నగరపాలక సంస్థ కొన్ని డివిజన్లో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ,జనసేన పార్టీ ఇన్చార్జిలు కలిసికట్టుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అయితే గురువారం ఉదయం తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులలో ఒకరిపై ఒకరు కి విభేదాలు తలెత్తినట్లు స్పష్టమవుతుంది. డివిజన్ లో తలెత్తిన చెత్త సమస్య ఘటన పై వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ విభేదాలు నేడు తారస్థాయికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టినరోజు వేడుకలకు హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ ఒకరికి ఒకరు కేకులు తినిపించుకొని సఖ్యత చూపించిన మరునాడే విభేదాలు తారస్థాయికి చేరుకొని దూషణకు దారితీసాయి. జనసేన పార్టీ 10వ డివిజన్ ఇంచార్జ్ మైనార్టీ కి చెందిన వ్యక్తి. పదో డివిజన్ లో ఒక విషయమై ఫోన్ చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ పై తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అనుచిత వ్యాఖ్యలతో విరుచుకుపడ్డాడని పార్టీ నాయకుడు తెలిపారు. దీనితో కూటమి ప్రభుత్వం లో ఉన్న రెండు పార్టీ లలో క్రింది స్థాయి నాయకులలో సఖ్యత లేదని తెలుస్తోంది. ఇరు పార్టీ పెద్దలు కలుగజేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇరు పార్టీ ఇన్చార్జిల మధ్య స్నేహభావంతో సత్సంబంధాలను కుదర్చడానికి ప్రయత్నం చేయాలని, లేనియెడల పదవ డివిజన్లో ఇరు పార్టీల నాయకుల మధ్య అంతరం పెరిగి డివిజన్లో కూటమి పార్టీల మధ్య దూరం పెరిగే అవకాశం ఉంది. ఇరు పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో తెలుగుదేశం, జనసేన పార్టీ మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాల్సిందిగా కొంతమంది రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు. ఇంకొక ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో డివిజన్లోని ఇరు పార్టీ నాయకులు మధ్య విభేదాలు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది.

## రైతు సమస్యలపై నేడు డయల్ యువర్ కలెక్టర్

- రైతుల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకునేందుకు ఏర్పాట్లు

- ఉదయం 8.30 గం. నుంచి 10.30 గం. వరకు కార్యక్రమం నిర్వహణ

రైతులు చేయవలసిన ఫోన్ నెంబర్ 91549 70454



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) జిల్లాలో ఖరీఫ్ – 2025 సీజన్‌కు సంబంధించి ఎరువుల సరఫరా, సమస్యలపై ప్రతి శుక్రవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని.. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎరువులను రైతులకు సరఫరా చేయడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఎరువులు సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అయినా అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలు, పంపిణీ ఏర్పాట్లు, వరికి ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి సమాచారాన్ని తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదులు, సమస్యలను 91549 70454 నంబర్‌కు ఫోన్‌చేసి నేరుగా కలెక్టర్‌కు తెలియజేయవచ్చున్నారు. రైతులతో పాటు డీలర్లు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు.. ఇలా ఎవరైనా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## గురువుల సేవలు విశిష్టమైనవి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):గురువలు అందించే సేవలు విశిష్టమైనవి అని వాటికి విలువ కట్టలేమని తెలియజేస్తూ టీచర్స్ డే సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాచవరం విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి ప్రేమతో బహుమతులు అందజేసి తమ గురు భక్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాష మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, ఉపాధ్యాయుడుగా రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించేందుకు బాటలు వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని మాట్లాడుతూ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలుగు తెలియజేయగా మూలపాడు కాంప్లెక్స్ సిఆర్ఎంటి నాగేశ్వరావు మాట్లాడుతూ, డాక్టర్ సెల్పాయపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో మనం కూడా నడవాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ షేక్ గౌసియా బేగం పాల్గున్నారు.

## గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి - జాయింట్ కలెక్టర్

మచిలీపట్నం సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లాలోని గృహ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులతో జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో తరచుగా సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. గృహ నిర్మాణాల పురోగతిపై గత సమావేశంలో అధికారులకు లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ కొన్ని మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదని, ఉయ్యూరు, తోట్లవల్లూరు వంటి మండలాల్లో పురోగతి శూన్యంగా ఉందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిస్తూ, వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాలను ముందుకు తీసుకువెళ్లి పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం పొందుతున్న వెనుకబడిన వర్గాల లబ్ధిదారులు గృహాలను త్వరితగతిన నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని చెబుతూ అధికారులు లేఅవుట్లను క్షేత్రస్థాయిలో సందర్శించి అవసరమైన వాటికి మెరక పనులు, అప్రోచ్ రోడ్లు నిర్మించాలని సూచించారు. సమావేశంలో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి పోతురాజు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జెడ్పి డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డిఆర్డిఏ పిడి




హరిహరనాథ్, డీఎస్ఓ జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, మత్స్య శాఖ అధికారి నాగరాజా, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పర్యాటక శాఖ అధికారి రామలక్ష్మణరావు, బీసీ వెల్ఫేర్ అధికారి జి రమేష్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):గణనాథుని నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. కొండపల్లిలోని ప్రధాన సెంటర్లో చవితి పూజలను అందుకుంటున్న గణనాథుడిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. వినాయక స్వామి వారికి హారతినిచ్చారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి, అందరూ సంతోషంగా ఉండాలని, అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రుల నిర్వాహక ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేదు- ఆర్డిఓ చైతన్య



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి): మండల పరిధిలోని ఈలప్రోలు సొసైటీలో రైతులకు పంపిణీ చేస్తున్న ఎరువులను గురువారం నాడు విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య తనిఖీ చేశారు. రైతులకు అందిస్తున్న ఎరువుల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న, సన్నకారు రైతులకు ముందుగా అందాలని,ఈపాస్ బ్యాలెన్స్ బుక్ బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ సక్రమంగా నిర్వహించాలని, అందరికీ అందేలాగా క్రమ పద్ధతిలో పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. రైతులు నానో యూరియాను రెండవ దఫా మూడోదఫాగా డ్రోన్ సహాయంతో స్ప్రే యాలి సూచించారు. యూరియా కొరతలేదని అందరికీ తప్పకుండా అందజేస్తామని అభయమించారు. ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ కోండ్రు బాబురావు- జి. కోటేశ్వరరావు..







విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) అలుపెరుగని పోరాటయోధుడు, క్రమశిక్షణ యోధుడు కామ్రేడ్ కొండ్రు బాబురావుని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. 50 వ డివిజన్ సిపిఐ ఆధ్వర్యంలో కొండ్రు బాబురావు 6 వ వర్ధంతి గొల్లపాలెం గట్టు వద్ద జరిగింది, ఈ వర్ధంతి సభకు స్థానిక డివిజన్ పార్టీ కార్యదర్శి మోకా దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో బాబురావు చిత్రపటానికి జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ దోనేపూడి శంకర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ విజయవాడ నగర పార్టీ కార్యవర్గ సభ్యుడుగా కామ్రేడ్ కోండ్రు బాబురావు ముఖ్యంగా పాతబస్తీలో పార్టీ విస్తరణకు తన వంతు కృషి చేశారని, నేడు అనేకమంది కార్పొరేటర్ గా ఎమ్మెల్యేగా ఉప్పలపాటి రామచంద్ర రాజు, కాకర్లపూడి సుబ్బరాజు, షేక్ నాసరవల్లి, ఎన్నికైన ప్రతినిధులు చేసిన అభివృద్ధిలో తన వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించి మాట్లాడిన సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, దోనేపూడి శంకర్ నిబద్ధత కలిగిన కామ్రేడ్ కొండ్రు బాబురావు, కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించడమే కాకుండా అనేకమంది యువకులను పార్టీ వైపు ఆకర్షించేట్లు చేశారన్నారు. సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య మాట్లాడుతూ నాటి 8, 12,37, నేటి 50 డివిజన్లో కొండ ప్రాంతాల అభివృద్ధిలో బాబురావు కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టిరాయప్ప, మూలి సాంబశివరావు, అపరబోతు రాము, కొట్టు రమణారావు, సంఘాల పేరయ్య, కార్యవర్గ సభ్యులు, సింగరాజు సాంబశివరావు, డివి రమణబాబు, దోనేపూడి సూరిబాబు, బుద్దే రాజా, లంక గోవిందరాజులు, నగర ప్రజానాట్యమండలి అధ్యక్షులు ఎస్కే నజీర్, స్థానిక పెద్దలు పితా మోహన్ రావు, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు పార్టీ నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## పదోన్నతి పై వెళ్ళిన ఉద్యోగులకు సన్మానం



కంకిపాడు, సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు కొంతమంది బదిలీ కాగా, మరికొందరు పదోన్నతి పై ఇతర జిల్లాలకు బదిలీ అయినా, పిహెచ్సికి బదిలీపై వచ్చిన వారిని ఘనంగా సన్మానించారు. ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరఫున సిబ్బంది వీరందరినీ శాలువాలతో సత్కరించి మెమొంటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష చంద్రిక, కృష్ణారావు, శ్రీనివాసరావు, ఏపీ ఎన్జీవో కంకిపాడు ప్రెసిడెంట్ పురుషోత్తం రాజు, ఉయ్యూరు ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, రాజమణి,సారమ్మ, శ్యామల ,శ్యామ్, హాస్పటల్ సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఎల్ఐసి 69వ వారోత్సవాలు.



జగ్గయ్యపేట సెప్టెంబర్ 4 (వార్తప్రభ)పట్టణంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) 69వ వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ వి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు మరియు సిబ్బందికి స్మైల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం వారోత్సవాలు సందర్భంగా పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మరియు ఏజెంట్ లు, సిబ్బందికి నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బ్రాంచ్ మేనేజర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం 69వ ఎల్ఐసి వారోత్సవాలు సందర్భంగా బ్రాంచి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం ఆర్ ప్రసన్నకుమార్, ఏవో భాగ్యశ్రీ, సీనియర్ ఏజెంట్ పి వెంగళరావు, స్మైల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఐశ్వర్య, సిబ్బంది వాసవి, దీవెన, సుందర్

## జిల్లాలో యూరియా కొరత లేదు.

***సక్రమంగా సకాలంలో రైతులకు యూరియా అందించాలి-కలెక్టర్ డీకే బాలాజీ.***



మచిలీపట్నం సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా సక్రమంగా సకాలంలో సంబంధిత రిటైల్డ్ డీలర్లకు సరఫరా అయ్యేలా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు హెూల్సేల్ డీలర్లకు సూచించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలిసి వ్యవసాయ అధికారులు, హెూల్సేల్ డీలర్లు, రవాణాదారులతో యూరియా సరఫరా పై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో బుధవారం జరిగిన సంఘటన పునరావృతం కాకుండా అందరూ జాగ్రత్త వహించాలన్నారు.యూరియా రవాణాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.రైతులు బారులు తీరకుండా ఎక్కడికి అక్కడ ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలన్నారు.మండలాల్లో ఎక్కడ యూరియా అవసరం ఉందో ముందుగా అక్కడి రీటైల్ డీలర్లకు అందజేయాలన్నారు. ఒక డోసు కూడా ఇవ్వని గ్రామాలకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యూరియాతోపాటు పొటాషియం ఇతర ఎరువులను కలుపుకోకుండా కేవలం యూరియా బస్తాలను మాత్రమే హెూల్ సేల్ డీలర్లు అందరూ ఒక వాహనంలో తీసుకొని రిటైల్ డీలర్లకు సరఫరా చేయాలన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు యూరియా బస్తాలు అమ్మినప్పుడే ఎప్పటికప్పుడు వారి నుండి బయోమెట్రిక్ తీసుకొని వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. కంపెనీల నుండి సరఫరా అవుతున్న యూరియా ఆలస్యం లేకుండా త్వరగా సరఫరా అయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డిడి మనోహర్రావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, ఆర్టీవో మురళీధర్, డిసి ఓ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏడీ మణిధర్, సబ్ డివిజనల్ ఏ డి లు సునీల్, జయప్రద శ్యామల కవిత స్వర్ణలత రమాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి ఫారుక్ ను కలిసిన అజ్మీర్ పిఠాధిపతి

***మిలాద్ ఉన్ నబి సందర్భంగా శుభాకాంక్షలు***



అమరావతి, సెప్టెంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎండి ఫారుక్ ను రాజస్థాన్ అజ్మీర్ దర్గా పీఠాధిపతులు సయ్యద్ సుల్తాన్ హసన్ చిస్టీ బాబా గురువారం నాడు ప్రత్యేకంగా కలిశారు. మంత్రి కార్యాలయంలో వారిని కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి అజ్మీర్ గురువును ఘనంగా సత్కరించారు. అనంతరం యావత్ ముస్లిం సమాజానికి ఈద్ మిలాద్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి పాలనలో సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా దూఆ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఫారుక్ సుబ్లి, అఫ్సర్ జమా, ముస్లిం మత గురువులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన కౌన్సిలర్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రామికనగర్ (కొత్తగేటు) ఏరియా లో ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొండ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది దీని కారణంగా 50 ఇళ్లు ముంపునకు గురయ్యాయి ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించక పోవడంతో తానే స్వయంగా సొంత నిధులు వెచ్చించి కొండ వాగు నీటి మళ్లింపు చేపట్టారు.మూడు రోజులుగా ముంపులో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని పేర్కొంటూ సొంత నిధులు వెచ్చించి నీటి ప్రవాహాన్ని మళ్లించిన కౌన్సిలర్ గుంజ శ్రీనివాసు కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి - ఎస్ఎఫ్ఐ

**జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలి - ఎస్ఎఫ్ఐ**




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 4 (వార్త్రప్రభ)**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జగ్గయ్యపేట మండలం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ఇతర విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ కళాశాల విద్యార్థులతో జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఎమ్మార్వో కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల కార్యదర్శి ఎస్.ప్రణయ్ తేజమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దుర్మార్గమని .విద్యార్థుల సమస్యలను పట్టించుకోవట్లేదని , గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టాల్సి వస్తుందని ,దీనివలన అనేక మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని విమర్శించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఈరోజు హామీలు నిలబెట్టుకోవడం లేదని అన్నారు. ఎన్నికలముందు పూర్తి ఫీజు రీయింబర్స్ ఇస్తామని హామీ ఇచి ఇప్పుడు అరకొరగానే రీయింబర్స్ విడుదల చేస్తున్నారని పూర్తి ఫీజు రీయింబర్స్ ఇవ్వడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు నారా లోకేష్ వంద రోజుల్లో జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారని నేటి వరకు హామీ అమలు చేయకపోవడం దారుణమని అన్నారు వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న పూర్తి ఫీజు రియంబర్స్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో విద్యార్థులకు ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే సెప్టెంబర్ 6వ తారీఖున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగబోతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిహాన్, రెహమత్, వంశీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో గురువు స్థానం గొప్పది

**మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**
**మండలంలో ఉత్తమ గురువులకు అవార్డులు**



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులకు చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, చేతుల మీదుగా అవార్డులు అందచేసి, శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువులను, తల్లి తండ్రులను గౌరవించాలని అన్నారు.తల్లిదండ్రుల తర్వాత స్థానం మన జీవితంలో గురువులదేనని అన్నారు.ఈ రోజు భారతదేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. అన్ని వృత్తులలో బోధన అత్యంత గొప్పదని నమ్మిన ఒక గొప్ప విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయన కొనియాడారు.మన జీవితాన్ని వెలుగులోకి తెచ్చి, జ్ఞానంతో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని అన్నారు.వారు కేవలం పుస్తకాలలోని పాఠాలను మాత్రమే కాకుండా, జీవితంలోని విలువైన పాఠాలను నేర్పుతారు,ప్రతి విద్యార్థిలో ఉన్న అద్భుతమైన ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించి, ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కీలక పాత్ర ఉపాధ్యాయులు పోషిస్తారని అన్నారు.వారు కొవ్వొత్తుల వంటివారు, తమను తాము అర్పించుకొని మనకు వెలుగునిచ్చే వారు ఉపాధ్యాయులని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఇఓ పుష్పలత, మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎరువులు అమ్మిన వెంటనే ఈ పోస్ లో నమోదు చేయాలి

**● ఎం ఆర్ పి ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలి ● ఆధార్ కార్డు ద్వారా మత్రమే రైతులు ఎరువులు కొనుగోలు చేయాలి ● ఎరువులు బ్లాక్ మర్కెట్ లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం ● సేంద్రియ ఎరువులు, నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలి ● మోతాదుకు మించి ఎరువులు వాడితే భూసారం తగ్గిపోతుంది**
**● మైలవరం,జి.కొండూరు మండలాల్లో ఎరువుల షాపును తనిఖీ చేసిన జెసి కె.ఇలక్కియ, సబ్ కలెక్టర్ కావూరి చైతన్య**



**మైలవరం/జి.కొండూరు:సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎరువులను రైతులకు అమ్మిన వెంటనే ఈ-పోస్ లో నమోదు చేయాలనీ, ఆధార్ కార్డు ద్వారా మత్రమే రైతులు ఎరువులు కొనుగోలు చేసేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఇలక్కియ,సబ్ కలెక్టర్ కావూరి చైతన్య డీలర్ల ను ఆదేశించారు. మైలవరం డివిజన్లోని మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వివిధ గ్రామాలలో ఎరువుల దుకాణాలను ఆయా మండలాల రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గురువారం సాయంత్రం విస్తృత తనిఖీలు నిర్వహించారు.మైలవరంలో మన గ్రోమోర్ సెంటర్, కామధేను మెనూర్ డిపో, మొర్సుమిల్లి పిఏసిఎస్ జి.కొండూరులో మన గ్రోమోర్ సెంటర్, సాయి బాలాజీ ఎంటర్ప్రైజెస్ వెలగలేరు పిఏసిఎస్, ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు పిఏసిఎస్ లను సందర్శించి సబ్ కలెక్టర్ కావూరి చైతన్య తనిఖీలు చేపట్టారు.ఎరువుల గూడంలోని ఫిజికల్ స్టాకు కి మరియు ఈపోస్ లోని స్టాకుకి వ్యత్యాసం ఉందో లేదో పరిశీలించా రు.ఈ పోస్ లోని స్టాకు కు గూడంలో ఉన్న స్టాకు కు వ్యత్యాసం ఉండకూడ దని డీలర్లకు సూచించారు.రైతులకు ఎరువులు ఎం ఆర్ పి ధరకు మాత్రమే విక్రయించాలని,అధిక ధరలకు అమితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఎరువుల కొరత చూపి వ్యాపారులు బ్లాక్ మర్కెట్ లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్టాకు రిజిస్టరు ను ప్రతి రోజు సక్రమంగా రాయలని వ్యాపారులకు సూచించారు.జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎన్టీఆర్ జిల్లాకు యూరియ మరియు ఇతర ఎరువులు వస్తాయని తెలిపారు. రైతులు ముందస్తుగా యూరియ కొనుగోలు చేసుకోవలసిన అవసరంలేదన్నారు. ఎరువులు మోతాదుకు మించి వాడితే భూసారం దెబ్బతిం టుందని తెలిపారు.వరిపొలానికి ఒకటో విడత 30 కిలోలు, రెండవదపఫా 30 కిలోలు మూడవ విడతలో ఎకరానికి 30 కిలోలు మాత్రమే యూరియ వెయ్యాలని సూచించారు.రెండవ దపా మరియు మూడవ దపా నానో యూరియ నానో డి.ఏ.పి వాడాలని తద్వారా ఎరువు వినియోగ సామర్థ్యం పెరుగుతుందని రైతులకు తెలియజేయాలని డీలర్లకు సూచించారు. సెప్టెంబరు నెలలో ఇప్పటి వరకు ఇబ్రహీంపట్నం మండలంలోని మూడు సొసైటీలకు-45 టన్నులు జి.కొండూరు మండలంలో ఐదు సొసైటీలకు- 75 టన్నులు, మైలవరం మండలంలోని నాలుగు సొసైటీలకు- 50 టన్నులు, మన గ్రోమోర్ సెంటర్లకు-20 టన్నులు, ప్రైవేట్ డీలర్లకు- 45 టన్నులు చొప్పున యూరియా ఎరువు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతానికి రైతులకు సరఫరాచేయటం జరుగుతుందని తెలియజేశారు.మైలవరం డివిజన్లోని మూడు మండలాలకు 200 టన్నులు ఇండెట్ పెట్టడం జరిగిందన్నారు.రైతులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం శ్రీనివాసరావు, తహసీల్దార్ అబ్దుల్ దరియా, జి.కొండూరు తహశీల్దార్ సి హెచ్ వెంకటేశ్వర్లు, మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల వ్యవసాయ అధికారులు కె. సంధ్యారాణి, కె. సిహెచ్. సూరిబాబు,రజిని తదితరులు పాల్గొన్నారు

# జిల్లా బెస్ట్ టీచర్ గా సుధారాణి

**వరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా డీఈవో**



**కూకట్ పల్లి సెప్టెంబర్4(వార్తాప్రభ):**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

# సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అధ్యాపక వృత్తి

**ఆచార్య మీనా హరిహరన్**
**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 4 (వార్తాప్రభ)**:జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు,సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు) విచ్చేసి శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ,జూనియర్, గురుకుల కళాశాలల మరియు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు,ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ,జ్ఞాపిక,పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్దంగా ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం బిల్డర్ మరియు సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.తదనంతరం ఆచార్య మీనా హరిహరన్ మాట్లాడుతూ ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి అని అన్నారు.అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు.గురువు తన శిష్యులలో చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి,జ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం శ్రమిస్తుంటారు.మనిషి జీవించడానికి గాలి,నీరు,ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు.దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటానికి విద్యయే ప్రధాన కారణం.ఈనాడు సమాజంలో వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులందరరూ కూడా గురువు అడుగుజాడలలో నడిచిన వారే.కేవలం పాఠ్య పుస్తకాలలోని పాఠాలే కాకుండా క్రమశిక్షణ,మానవతా నైతిక విలువలు పెంపొందించడం,ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటు పడతాడు గురువు.ప్రతి సంవత్సరం మన దేశంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. సెప్టెంబరు 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. రాధాకృష్ణన్ రాజకీయ వేత్త,తత్వవేత్త,గొప్ప రాజనీతిజ్ఞుడు,రచయిత మరియు విద్యావేత్త అని కొనియాడారు.రాధాకృష్ణన్ ఈ సమాజానికి ఉపన్యాసకుడిగా,ఆచార్యునిగా, ఉప కులపతిగా,ఆక్స్ ఫర్డ్ వంటి ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో తత్వశాస్త్ర బోధకునిగా,రష్యాలో భారత రాయబారిగా,రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా,యునెస్కో అధ్యక్షునిగా,యూజీసీ ఛైర్మన్ గా, ఉప రాష్ట్రపతిగా,రాష్ట్రపతిగా విశేషమైన సేవలు అందించారు. ఆయనను భారతరత్న మరియు బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ వంటి అవార్డులు వరించాయి అని తెలిపారు.ఆయన భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీతి ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన సెప్టెంబరు 5న భారత ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉంది అని తెలిపారు.నేటి యువ అధ్యాపకులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నూతన విద్యా విధానంలో వస్తున్నటువంటి మార్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి,ఆకళింపు చేసుకొని,సమాజంలో క్షేత్ర స్థాయిలో వస్తున్న మార్పులను నిశితంగా గమనిస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని భావి భారత పౌరులు కాబోయే విద్యార్థిని,విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే సామాజిక బాధ్యత అధ్యాపకులది.భారతీయ సనాతన విధానంలో గురుశిష్య బంధంలోని నైతికతను పరంపరాగతంగా కాపాడుకుంటూ రావాలని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డిగారు,మండల విద్యాధికారి వెంకటయ్య,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు,బసవలింగం,తాజ్ బాబు,వసుంధర,అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి,అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు,జి.వి.రావు,శివరామకృష్ణ,బాలాజి, విష్ణు ప్రసాద్,ఖాదర్ మొయినుద్దీన్,సత్యవాణి, వరలక్ష్మి,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం. నక్క బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 4( వార్త ప్రభ )** ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలుస్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ యం,నక్క బాబురావు, విద్యా వేత స్వామి గోపాల రావు లు మాట్లాడుతూఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను కూడా పాటిస్తూ జీవితంలో పైకి రావాలని అన్నారు. సెల్ఫ్ గవర్నమెంటు పేరుతో విద్యార్థులకే పూర్తి పాఠశాల నిర్వహణ బాధ్యతలు అప్పగించి, ఉపాధ్యాయులు పర్యవేక్షణ మాత్రం చేయడం విశేషమన్నారు. సంప్రదాయబద్ధమైన వస్త్రధారణతో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఏమాత్రం తీసుకోకుండా బోధన కార్యక్రమాలు క్రమశిక్షణ నిర్వహణ వంటి బాధ్యతలు సమర్థవంతంగా చేశారు. పాఠశాలలో క్విజ్, వ్యాసరచన ,వక్తృత్వం వంటి పోటీలు నిర్వహించి స్థలదాత స్వామి గోపాలరావు చేతి మీదగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పాఠశాలను సర్వతోముఖాభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నట్లు , దానికి దాతలు, అధికారుల సహకారం ఉన్నట్లు తెలిపారు. తదుపరి పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరిని విద్యార్థులు ఘనంగా సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, బండి రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, కే ఎస్ భారతి, స్వర్ణలత, వాణి, స్వాతి శిల్ప, త్రివేణి, ప్రమీల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూపూడి లో భారీ పేలుడు

**● పేలుడు దాటికి ధ్వంసమైన ఇల్లు ● పాక్షికంగా దెబ్బతిన్న చుట్టుపక్కల ఇళ్ళు ● దీపావళి మందుగుండు సామగ్రి తయారీ అనుమానం**
**● పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కు పేలుడు అవశేషాలు**





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని కొత్త జూపూడిలో జరిగిన భారీ పేలుడు ఘటనపై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. బుధవారం రాత్రి జూపూడిలోని ఓ ఇంటిలో భారీ పేలుడు సంభవించింది. దీనిపై అనేక కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి భవనం, పక్కన రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమవడం, మరో రెండు గృహాలు పాక్షికంగా దెబ్బతినడం చూస్తే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. భారీ ఎత్తున పేలుడు పదార్థాలు కలిగి ఉండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈ ప్రాంతంలో కొంతమంది దీపావళి మందుగుండు సామగ్రి తయారు చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనేక చోట్ల ఇళ్ల ముందు చిన్నచిన్న చిప్స్ గుట్టలు ఉన్నాయని, వీటితో బాంబులు తయారు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొంతకాలం నుంచి నివాసాల మధ్య మందుగుండు సామగ్రి తయారు చేస్తున్నా నిఘా వర్గాలకు తెలియలేదంటే ఆశ్చర్యం కలిగిస్తోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. పేలుడు జరిగిన తరువాత దీనికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే భారీ పేలుడు నాటు బాంబు వల్ల జరిగిందా? లేక మందుగుండు సామగ్రి నిల్వ వల్ల జరిగిందా? అనేది స్పష్టత లేదు. సంఘటనా స్థలంలో బాంబుల ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. కొన్ని పేలుడు అవశేషాలను స్వాధీనం చేసుకుని పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపారు. ఫోరెన్సిక్ నిపుణుల రిపోర్ట్ ఆధారంగా పేలుడుకు గల కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలు జరగాలి.

**ఎం.ఈ.ఓ. కీ వినతిపత్రం అందజేసిన యూ.టీ.ఎఫ్.నాయకులు**



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 4( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండల పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలను చేపట్టి సన్మానించాలని మండల విద్యాశాఖ అధికారి,డి, రవీంద్ర కీ వినతి పత్రాన్ని మండల యూటీఎఫ్ నాయకత్వం అందజేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు పిలీలా ,జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్, మండల అధ్యక్షుడు పాము. నాగేశ్వరావు ,గౌరవ అధ్యక్షులు చాగర్ల రామారావు, భారతి,మాజీ అధ్యక్షులు నల్లపునేని సుబ్రమణ్య స్వామి , సీనియర్ నాయకులు దైద, దానయ్య , చెవుగాని శ్రీనివాసరావు సభ్యులుభూతరాజు లింగయ్య ,కోశాధికారి జామా మోహన్ రావు ,సభ్యులు వి కిషోర్ బాబు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తా

**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సల్మా షిరీన్ నియామకం**





**చేజర్ల సెప్టెంబరు 03 (వార్తాప్రభ)** టీడీపీ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు మరియు రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిల కృషివల్లే తనకు రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించిందని షేక్ సల్మా షరీన్ పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడుతో పాటు పలువురు టీడీపీ ముఖ్య నాయకులు కూడా తమకు అండగా నిలిచారని తెలిపారు.ఈ పదవి వచ్చేందుకు సహకరించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# టౌన్ ప్లానింగ్ అధికారా..? లేక రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగా..?



**మచిలీపట్నం సెప్టెంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి కార్పొరేషన్ ఉద్యోగ విధులను విస్మరించి గురువారం మచిలీపట్నం రిజిస్టర్ కార్యాలయంలో కంప్యూటర్లో సిబ్బంది కుర్చీలో కూర్చున్న దృశ్యం తీవ్ర దుమారం రేపుతుంది. నగరపాలక సంస్థలు టౌన్ ప్లానింగ్ అధికారిగా ఉద్యోగం విధులు నిర్వహించాల్సిన సమయంలో తన విధులను పక్కనపెట్టి రిజిస్టర్ కార్యాలయంలో కనిపించడం తో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందులోనూ ఉద్యోగ సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారి రిజిస్టర్ కార్యాలయం కంప్యూటర్ విభాగంలో సిబ్బంది కుర్చీలో కూర్చున్న ఫోటో కెమెరాకు చిక్కింది. దీనితో నగరపాలక సంస్థకు చెందిన కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారి రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగం నిర్వర్తిస్తున్నారా? అని అనుమానం కలుగుతుంది. ఏది ఏమైనా ఉన్నత ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి విధులు నిర్వహించాల్సిన సమయంలో రిజిస్టర్ కార్యాలయంలో కనిపించడం పై పలువురు ప్రశ్నిస్తున్నారు? కార్పొరేషన్ అధికారి ఉద్యోగ విధులను విస్మరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారులు మచిలీపట్నం నగర టౌన్ ప్లానింగ్ అధికారి రిజిస్టర్ కార్యాలయంలో అధికారికంగా మున్సిపల్ కార్పొరేషన్ పనిపై వెళ్ళారా లేక తన సొంత పనిపై వెళ్లారో తెలియాల్సి ఉంది.



సమైక్య పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షులు గంటి కుమార్ చౌదరి యాదవ్ ఇతర నాయకులతో కలసి గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గుంటి శ్రీనివాస్ యాదవ్ మరియు సుదర్శన్ యాదవ్ పాల్గొన చిత్రం వార్తా ప్రభ, హైదరాబాద్

# సామాజిక చైతన్య జ్ఞాన జ్యోతులు అధ్యాపకులు






**గుంటూరు,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు ముందుస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె వి బ్రహ్మం అధ్యక్షుత వహించారు. వీరు మాట్లాడుతూ మాజీ రాష్ట్ర పతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని,అజ్ఞాన అందకారంలో ఉన్నటువంటి వారికి వెలుగులు ప్రసరింపచే దివ్య తేజోమూర్తులు గురువులని అటువంటి గురువులకు సన్మానం చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యోగిష్ చంద్ర ( తులసి సీడ్స్ ప్రవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ ) మాట్లాడుతూ మానవ జీవితం ఎటువంటి అడ్డంకులు లేకుండా, ఒడిదుడుకులు లేకుండా ప్రశాంతంగా ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరికి మంచి గురువు ఆలోచనలు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా కావాలని చెప్పారు. అదే విదంగా ఏ రంగం లో నైనా రానించాలంటే గురువు యొక్క ఆశీస్సులు తప్పనిసరిగా ఉండాలని,ఎటువంటి ప్రతి పలాపేక్ష లేకుండా, తన శిష్యులు పొందిన విజయాలో ఆనందాన్ని చూసే వ్యక్తి,పంచానికి మార్గ నిర్దేశకులు చేసే శక్తి గురువులని పేర్కొన్నారు. కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం అధ్యాపక వర్గాన్ని ఘనంగా సత్కరించారు.కార్యక్రమం లో పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళిధర్, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్ మరియు అధ్యాపక, అధ్యాపాకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంప్ లో ఘనంగా జరిగిన ఎం డి చక్రవర్తి జన్మదినం





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతంలో సేవా దృక్పథంతో కోట్లాది రూపాయల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించిన పంచకర్ల కుటుంబీకులు అభినందనీయులని ప్రముఖ పారిశ్రామిక వేత్త, లయన్స్ పాస్ట్ గవర్నర్, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎం డి చక్రవర్తి పంచకర్ల జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం హాస్పటల్ వద్ద ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ ను పుట్టగుంట సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ హనుమాన్ జంక్షన్ లో పెట్టటం అభినందించదగ్గ విషయమని అన్నారు. సేవ చేయాలనే తపన ఉంటే తప్ప ఈ ప్రాంతంలో ఇటువంటి హాస్పటల్ పెట్టటం మామూలు విషయం కాదన్నారు. ముందుగా లయన్ పంచకర్ల చక్రవర్తి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆహుతులు సమక్షంలో కేక్ కట్ చేశారు. పలువురు అభినందనలు తెలిపారు. వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ మా హాస్పటల్ కు వచ్చిన వారికి రాయితీ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడివ్యాలి డైరెక్టర్ డాక్టర్ సుధా పి, మేడికొండ బుచ్చిబాపయ్య, నందిగం స్వామి, సుంకర సుభాష్ చంద్రబోస్ , భాను సుందర ప్రసాద్ ,చలసాని వేంకటేశ్వరరావు , అక్కినేని రాఘవేంద్రరావు, తాడి రంగారావు, మత్తి రాంబాబు, డాక్టర్ పి వి మల్లిఖార్జునరావు, కలపాల రంగారావు , వీరమాచినేని నాగయ్య, కట్టా నరేంద్ర ,మాకినేని శ్రీనివాసరావు, జింకా నలగామరాజు, మత్తి సాంబశివరావు, గంధం నారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మార్కెట్ గణపయ్యను దర్శించుకున్న కేశినేని వెంకట్



**నందిగామ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వాసవి మార్కెట్ లో కొలువై 3.20 కోట్ల రూపాయలతో అలంకరింపబడిన గణేష్ మహారాజును విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసిన శివనాద్ (చిన్ని) కుమారుడు కేశినేని వెంకట్ గురువారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ స్టాండింగ్ కౌన్సిల్, ప్రముఖ న్యాయవాది షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, కౌన్సిలర్ మారం అమరయ్య, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమాం జాని,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాజా షేక్ అసిన్ భాష,చవట నాగేశ్వరరావు,చాకిరి శ్రీనివాసరావు, మనబోతుల శ్రీను బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నిర్ణయంపై హర్షం !

## –అర్చక సమాఖ్య అధ్యక్షుడు రమణమూర్తి..



**గుడివాడ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** అర్చకుల మనోభావాలకు అనుగుణంగా దేవాలయాల్లో అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు అర్చక సమాఖ్య గుడివాడ డివిజన్ అధ్యక్షులు భారతుల వెంకట రమణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ఆలయాల్లో నిర్వహించు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అర్చకులు కీలక నిర్ణయమని రాజకీయ నాయ కులు ఆలయాలు అధికారులు కమిషనర్ లు ఆలయాల్లో హెూమాలు, యాగాలు, అభిషేకాలు, కుంభాభిషేకాలు వివిధ పూజా కార్యక్రమాలలో జోక్యం చేసుకోకూడదని ప్రభుత్వం జీవో నెంబర్ 223 జారీ చేసినట్లు వివరించారు. ఆలయాల్లో పూజారులలో ఏ విషయంలోనై ఏకాభిప్రాయం కుదరకపోతే సరైన నిర్ణయం కోసం పీఠాధిపతి తో సంప్రదించవచ్చని ప్రభుత్వ సూచిస్తున్నట్లు ఆయన వివరించారు.

# వైభవంగా నందిగామలో గణపతి మహోత్సవాలు

- వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో రూ. 3.10 కోట్ల కరెన్సీ నోట్లతో గణనాథుని అలంకరణ



**నందిగామ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** పట్టణంలో వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 43వ వార్షిక గణపతి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల ప్రధాన ఆకర్షణగా గణనాథుడిని రూ. 3.10 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించడం జరిగింది. ప్రత్యేక అలంకరణను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు. గురువారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక దర్శనం చేసుకుని పూజలు జరిపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఇలాంటి మహోత్సవాలు ప్రజల్లో ఐక్యత, భక్తి, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు.

**భక్తుల రద్దీ నిర్వాహకుల ఏర్పాట్లు..** మహోత్సవాల కారణంగా నందిగామ పట్టణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక క్యూలైన్‌లు, భద్రతా చర్యలు చేపట్టారు. అదనంగా అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత వైభవోపేతంగా కొనసాగిస్తున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లి నందు ప్రధానోపాధ్యాయులు లూధర్ పాల్ ఆధ్వర్యంలో కళ్ళే పల్లి నారాయణరావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కూడూరు లో పౌష్టికాహార వారోత్సవం



**పెడన,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** పెడన మండలం కూడూరు గ్రామంలో శుక్రవారం నాడు పౌష్టికాహార వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో కల్పవల్లి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గర్భిణీలు బాలింతలు ను ఉద్దేశించి అంగన్వాడీ కార్యకర్తలు పలు సూచనలు సలహాలు అందించారు. పౌష్టికాహారం తీసుకుని వివిధ రకాల రుగ్మతలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి జయశ్రీ ఏఎన్ఎం రూపవాణి ఆశా వర్కర్ నాగమణి మహిళా పోలీసు హిమబిందు బండలా ప్రజా పరిషత్తు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# డ్రంక్ & డ్రైవ్ కేసులలో పట్టుబడిన నిందితులకు లక్షా 20వేలు జరిమానా !

**గుడివాడ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ గరగరావు కేసుల వివరాలు వెల్లడించారు. గుడివాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 12 మంది ముద్దాయిలను గౌరవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు గుడివాడ నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గారు ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 12 మందికి 1,20,000/- జరిమాన విధించినారు. గుడివాడ ట్రాఫిక్ పోలీసుల పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు గుడివాడ ప్రజలుకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# చివరి దశకు చేరుకున్న గణపతి నవరాత్ర మహొత్సవాలు..

- తొమ్మిదో రోజు శ్రీ శేష గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు..
- ఆరో తేదీ శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారి ఉత్సవ లడ్డూల వేలంపాట..
- మధ్యాహ్నం మూడు గంటలకు నిమజ్జన ఊరేగింపు..







**గుడివాడ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. తొమ్మిదో రోజు గురువారం శ్రీ శేష గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని గుడివాడ ఆర్డిఓ శ్రీ బాలసుబ్రమణ్యం శ్రీదేవి దంపతులు దర్శించుకున్నారు. తదుపరి ఆలయ ఈవో యార్లగడ్డ వాసు -పద్మా దంపతులు వారిని శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సత్కరించారు. స్వామివారి ఆశీస్సులతో ఉత్సవాలు అత్యంత దిగ్విజయంగా చివరి దశకు చేరుకున్నాయని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈనెల ఆరో తేదీ శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారి ఉత్సవ లడ్డూల బహిరంగ వేలం పాట జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకి మేళ తాళాల మధ్య స్వామి వారి ఉత్సవ విగ్రహ నిమజ్జన ఊరేగింపు అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. వేడుకల్లో భాగంగా పాదర్తి సిస్టర్స్ శిష్య బృందం నిర్వహించిన సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులకు కమిటీ చైర్మన్ రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు, దేవాదాయ శాఖ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**గుడివాడ పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో.. :** శ్రీ వినాయక చవితి సందర్భంగా స్థానిక బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. లోక కళ్యాణార్థం జరుగుచున్న ఈ వినాయక పూజ కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా ఈనెల 6వ తేదీ శనివారం రోజున ఉదయం 10 గంటలకు లడ్డూ ప్రసాదం వేలం పాట అనంతరం ఉదయం 11 గంటల నుండి శ్రీ గణేష్ శోభాయాత్ర నిమజ్జన మహోత్సవము జరుగుతుందని తెలియజేసారు. కావున యావన్మంది భక్త మహాశయులందరూ విచ్చేసి పై కార్యక్రమలయందు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు కాళేపల్లి పవన్‌కుమార్, ముప్పిడి నాగరాజు, మండల బాలకృష్ణ, మండల మురళీ, అజయ్, వాసు, సంపత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరతపై రైతులకు ఆందోళన వద్దు -కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ





**గుడివాడ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు చెప్పారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గుడివాడ పట్టణం, మండలంలోని మన గ్రోమోర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి యూరియా సరఫరా, పంపిణీ స్థితిగతులను విచారించారు. తొలుత గుడివాడ పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద గల మన గ్రోమోర్ కోరమండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ డీలర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అందులో ఉన్న స్టాకు వివరాలు, పంపిణీ వివరాలను మేనేజర్ కోటయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రైతులతో కాసేపు యూరియా పంపిణీ వివరాలు ముఖాముఖి మాట్లాడారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో కాసేపు ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో సమావేశమై యూరియా సరఫరా, పంపిణీ అంశాలపై సమీక్షించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ గుడివాడ మండలంలోని లింగవరం లోని రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్న గ్రామ రైతుల మల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, గోపాలస్వామితో యూరియా స్థితిగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు డోసుల యూరియా సరఫరా అయిందని, ఇంకొక డోస్ యూరియా అవసరం ఉందని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కావలసినంత యూరియా పంపిణీ చేస్తామని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. తదుపరి గుడివాడ మండలంలోని వలివర్తిపాడు గ్రామంలోని శ్రీరామ సొసైటీ, రైతు సేవ కేంద్రం లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి రైతుల సొసైటీ అధ్యక్షులు పంచకర్ల బ్రహ్మయ్య, పి వెంకటేశ్వరరావులతో మాట్లాడుతూ గత సంవత్సరం 27 వేల ట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. అయినప్పటికీ రైతుల్లో ఆందోళన ఎందుకు ఉందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు బయట షాపుల్లో ఏరియా బాగా దొరికేదని సొసైటీలకు ఇవ్వడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు అంతేకాకుండా ఒక బస్తా యూరియా కలుపు మొక్కలు నివారణ కోసం వాడుతున్నామన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కావలసినంత యూరియా ఇతర జిల్లాల నుండి కూడా తెప్పిస్తున్నామన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, గుడివాడ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడి కవిత, తహసిల్దారు కిరణ్, మండల వ్యవసాయ అధికారి అనంతలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, శ్రావణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న మహిళ దొంగలను పట్టుకున్న గుడివాడ రూరల్ పోలీసులు..

## -నాలుగు రోజుల్లో కేసు చేధించిన పోలీసులను అభినందించిన డిఎస్పి ధీరజ్ వినిల్..



**గుడివాడ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం లక్ష్మీ నగర్ కాలనీలో ఆగస్టు నెల 30వ తేదీన జరిగిన చోరీ కేసును గుడివాడ రూరల్ పోలీసులు నాలుగు రోజుల వ్యవధిలోనే చేధించారు. నిందితులు చోరీ చేసిన సొత్తును పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. కేసు చేర్పించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐ చంటిబాబు మరియు పోలీస్ సిబ్బందిలను అభినందించిన డిఎస్పి వారికి రివార్డులను అందజేశారు. గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్ఐ చంటిబాబులతో కలిసి కేసు వివరాలు డిఎస్పి ధీరజ్ వినిల్ వెల్లడించారు. లక్ష్మీ నగర్ కాలనీలో శేషు కుమారి అనే మహిళ ఇంటిలో ఖాళీగా ఉన్న వాటాలో అమ్మమ్మ రాజేశ్వరి, నాయనమ్మ రమావతి, లతో కలిసి విజయవాడకు చెందిన రాగమాధురి అనే మహిళ అద్దెకు దిగినట్లు తెలిపారు. ఇంటి యజమాని శేషు కుమారితో స్నేహపూర్వకంగా ఉంటూ, ఆమెను నమ్మ బలిసినట్లు చెప్పారు. తీర్థయాత్రల పేరుతో శేషు కుమారిని షిరిడి తీర్థయాత్రల పేరుతో తీసుకెళ్లి తిరిగి వచ్చే లేపు పథకం ప్రకారం నిందితుల ముగ్గురు చోరీకి పథకం యజమాని ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలు, దోచుకెళ్ళినట్లు చెప్పారు. బాధితురాలు శేషు కుమారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి ముగ్గురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 71.04 గ్రాముల బంగారం,327 గ్రాముల వెండి, విలువైన పట్టు చీరలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మహిళా దొంగలపై ఇప్పటికే రెండు మోసాలపై కేసులు ఉన్నాయని పేర్కొన్న డిఎస్పీ ధీరజ్ వినిల్ కేసు చేదించిన సిబ్బందిని ఎస్పీ గంగాధరరావు అభినందించినట్లు తెలియచేశారు.

# వీర కోటి మాస్టారు శతకోటి అభినందనలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు పంతగాని వీర కోటి మాస్టారుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు రావడంతో ఆయన పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విసన్నపేట చాట్రాయి రెడ్డిగూడెం మండలాల సభ్యులు అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రమేష్ వీర కోటి మాస్టర్ తో పాటు వెన్నంటి ఉంటూ అన్నివేళలా సేవలందిస్తున్న ఆయన ధర్మపత్ని నరసాపురం హైస్కూల్ హెచ్ఎం శోబాలతకు కూడా ప్రత్యేంక అభినందనలు తెలియజేశారు. సుదీర్ఘకాలంగా ఆయన అందిస్తున్న సేవలకు ప్రత్యక్ష సాక్షులుగా దేశ విదేశాలలో పలు ఉన్నత స్థానాలలో స్థిరపడిన వారు ఉన్నారని ఆయన సేవలకు నిలువెత్తు రూపం వారేనన్నారు.

# రికార్డు ధర పలికిన మై హెూమ్ భూజా లడ్డూ..బాలాపూర్ లడ్డూను దాటేసిందిగా



**హైదరాబాద్ ,సెప్టెంబరు 4 (వార్తాప్రభ) :** మాదాపూర్ మై హెూమ్ భుజాలో లడ్డు వేలం పాట రికార్డు ధర పలికింది. చాలా సేపటి వరకు లడ్డూ వేలంపాట హెూరా హెూరీగా సాగింది. ఈ వేలం పాటలో రూ. 51,07,777లకు లడ్డూను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత ఇల్లందు గణేష్ సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం ఇక్కడ లడ్డు వేలం పాట రూ. 29 లక్షలకు పాడారు. గతేడాది కూడా లడ్డూను గణేష్ ఏ దక్కించుకున్నారు. ఈ ఏడాది కూడా ఆయనే దక్కించుకోవడం విశేషం. గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత, ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామ వాసి గణేష్, సరిత దంపతులు ఈ లడ్డూను దక్కించుకున్నారు. ఇదిలా ఉంటే గతేడాది బాలాపూర్ లడ్డూ ముప్పై లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలం పాడగా ఇప్పుడు మై హెూమ్ భుజా లడ్డూ వేలంలో దానిని దాటేసింది.

